పాక్ ఉగ్రవాదానికి బాధితులం: భారత్

వాషింగ్టన్ : పాకిస్తాన్ ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని భారత్ వెల్లడించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఐరాస ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం.ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వథా చేయొద్దు" అని పాక్ మంత్రికి హితవు పలికారు. జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ ఈ ఈ వాఖ్యలు చేశారు.

అమెరికా ఏకపక్ష టారిఫ్‌లతో తీవ్ర పర్యవసానాలు

- డబ్ల్యుటిఓ సమావేశాల్లో చైనా ఆందోళన

బీజింగ్ : అమెరికా ఏకపక్షంగా విధించిన టారిఫ్‌లపై ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)లో చైనా రాయబారి లీ చెంగ్‌గాంగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ టారిఫ్‌లు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలకు కారణమవుతాయని, ప్రమాదకరమైన ప్రభావాలు వుంటాయని ఆయన పేర్కొన్నారు. కొత్త ఏడాదిలో మొదటిసారిగా జరిగిన డబ్ల్యుటిఓ జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తక్షణమే ఈ చర్యలను విరమించాలని ఆయన అమెరికాకు విజ్ఞప్తి చేశారు. నిబంధనల ఆధారిత బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పరిరక్షించేందుకు అర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పక్షాలను ఆయన సమావేశంలో కోరారు. అమెరికా ఏకపక్షంగా విధించిన ఈ టారిఫ్‌లు చైనా, ఇతర వాణిజ్య భాగస్వామ్య దేశాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా టారిఫ్ ప్రకంపనలు కలుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇటువంటి చర్యలు డబ్ల్యుటిఓ నిబంధనలను దారుణంగా ఉల్లంఘిస్తున్నాయని. ఆర్థిక అనిశ్చితిని ఎత్తిచూపుతున్నాయని, అంతర్జాతీయ వాణిజ్యానికి అంతరాయం కలిగిస్తున్నాయని లీ పేర్కొన్నారు. చివరకు నిబంధనలపై నిర్మితమైన బహుళపక్ష వాణిజ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తున్నాయన్నారు. ఇటువంటి చర్యలను చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అమెరికా కూడా తన వైఖరిని సరిదిద్దుకోవాలని సూచించారు. ఇయు, కెనడా, బ్రెజిల్, రష్యాలతో సహా 30కి పైగా డబ్ల్యుటిఓ దేశాలు అమెరికా ఏకపక్ష వైఖరినిపై తీవ్ర ఆందోళనలు వెలిబుచ్చాయి. అధికార రాజకీయాల శకానికి, ఆటవిక న్యాయానికి మళ్ళే పరిస్థితులను నివారించాలని అంతర్జాతీయ సమాజానికి కెనడా, న్యూజీలాండ్, సింగపూర్‌లు విజ్ఞప్తి చేశాయి. డబ్ల్యుటిఓను ఒక వేదికగా ఉపయోగించుకుని చర్చలు జరపాలని డబ్ల్యుటిఓ డైరెక్టర్ జనరల్ ఎన్‌గొజి ఒకొంజో ఇవీలా సభ్య దేశాలను కోరారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రస్తుత వాణిజ్య ఉద్రిక్తతలకు దోహదపడే అంశాలపై కూడా మాట్లాడుకోవాలని ఆమె కోరారు. ప్రస్తుతం నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో మనందరం ప్రశాంతతను పాటిస్తూ, చర్చలకు ద్వారాలు తెరిచి వుంచాలని ఆమె సూచించారు.

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అంశంపై కమిటీ

- నియామకం చేసినట్లు ప్రకటించిన హైకోర్టు సిజె

ప్రజాశక్తి-అమరావతి

కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయాలని రాష్ట్రం రాసిన లేఖకు తాము కట్టుబడి ఉండాలని లేదని హైకోర్టు వెల్లడించింది. సిఎం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలని లేదంది. న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా పనిచేస్తుందని, ఇందులో ఎవరూ జోక్యం చేసుకునేందుకు దారి లేదని చెప్పింది. ఈ వ్యవహారంపై న్యాయమూర్తులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఆ కమిటీ నివేదిక వచ్చే వరకు వేచి ఉండాలని పిటిషనర్‌కు హితవు చెప్పింది. కమిటీ నివేదికపై అభ్యంతరం ఉంటే, అప్పుడు దానిని సవాల్ చేసుకునేందుకు పిటిషనర్‌కు వీలుంటుందని చెప్పింది. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర నిర్ణయాన్ని సవాల్ చేస్తూ న్యాయవాదులు తాండవ యోగేష్, తురగా సాయి సూర్య దాఖలు చేసిన పిల్‌పై తదుపరి విచారణను వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. బెంచ్ ఏర్పాటు అంశం కమిటీ చెబుతుందని వెల్లడించింది. ఇదే అంశంపై న్యాయవాది గుండాల శివప్రసాద్‌రెడ్డి వేసిన పిల్‌ను కలిపి మూడు నెలల తర్వాత విచారణ చేస్తామని హైకోర్టు ప్రకటించింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ సంస్థ
యుఎన్‌బి యూనియన్ బ్యాంక్
భారత ప్రభుత్వ సంస్థ
యు.ఎం.ఎఫ్.బి విజయవాడ బ్రాంచి (53130)
ప్లాట్ నెం.14, బ్లాక్ నెం.86, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **యు.ఎం.ఎఫ్.బి విజయవాడ బ్రాంచి (53130)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: **మెస్సర్స్ శ్రీ రాజరాజేశ్వరి ట్రేడర్స్ మరియు హామీదారు శ్రీమతి బస లక్ష్మి రజని** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 54,33,239.05** (అక్షరాలా యాభై నాలుగు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల ముప్పై తొమ్మిది రూపాయల ఐదు పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 13-12-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారము **తేదీ. 14-02-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 54,33,239.05** (అక్షరాలా యాభై నాలుగు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల ముప్పై తొమ్మిది రూపాయల ఐదు పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుండురని తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ తూర్పు (గుణదల) జిల్లా రిజిస్టర్ ఫైల్, కృష్ణాజిల్లా, ప్రసాదంపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.ఎస్.నెం.69/11, డి.నెం.6-192లో మజ్జి హాబిటాట్ అనే పేరు గల అపార్ట్‌మెంట్‌లో మొదటి అంతస్తులో 906.0 చ.అ.ల ఫ్లాట్ బ్లిల్ట్ ఏరియా, 194 చ.అ.ల కామన్ ఏరియా, 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు నీటి పారుదల, మార్గాలు మరియు మెట్లు మొదలైన వాటిపై సాధారణ వినియోగాలతో కూడిన ఫ్లాట్ నెం.ఎఫ్3. **ఆస్తి హద్దులు: ఉత్తరం:** కె. పట్టాభి రామయ్య ఇతరులకు విక్రయించిన ఆస్తి, **దక్షిణం:** పంచాయితీ బజార్, **తూర్పు:** కె. నాగేశ్వరరావు మరియు ఉమ్మడి బజార్ ఆస్తి, **పడమర:** ఎం. మాలకొండయ్య గారి ఆస్తి. **ఆస్తి హద్దులు (ఫ్లాట్): ఉత్తరం:** మెట్ల మరియు శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, సాధారణ కారిడార్, **తూర్పు:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము.

తేది: 14-02-2025 అధీకృత అధికారి
ప్రదేశము: విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సిఇసి నియామకంపై విచారణ వాయిదా

న్యూఢిల్లీ : ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఎన్నికల కమిషనర్ల (ఇసి) నియామకానికి సంబంధించిన చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు బుధవారం వాయిదా వేసింది. సిఇసి, ఇసి నియామక ప్యానెల్‌లో గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సైతం ఉండేవారు. అయితే, కేంద్ర ప్రభుత్వం గతేడాది సిజెఐను తొలగించి.. ఆ స్థానంలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి చోటు కల్పించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి.. చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది. కొత్త చట్టాన్ని సవాల్ చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై ఫిబ్రవరి 19న విచారిస్తామని కోర్టు ప్రకటించింది.

బుధవారం విచారణలో ఎన్‌జీఓ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్.. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారించాల్సిన అవసరం ఉందన్నారు.

బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

26వ సిఇసిగా జ్ఞానేశ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సిఇసిగా జ్ఞానేష్ కుమార్‌ను కేంద్రం ఇటీవల నియమించిన విషయం తెలిసిందే. ఆయన గతేడాది సహకార మంత్రిత్వ శాఖలో పని చేస్తూ పదవీ విరమణ చేశారు. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ మంగళవారం పదవీ విరమణ చేసిన సంగతి తెలిసిందే.

రైతుల కోసం ఉద్యమిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కష్టాలు తెలుసుకోవాలని సూచించారు. మిర్చికి గిట్టుబాటు కల్పించకపోతే తాము రైతులకు అండగా ఉండి ఉద్యమిస్తామన్నారు. పత్తి, వరి, పప్పుదినుసులకు కూడా గిట్టుబాటు ధర లభించడం లేదని తెలిపారు.

పోలీసులు లేకుండా సాగిన జగన్ పర్యటన

ఎన్నికల కోడ్ నేపథ్యంలో మాజీ సిఎం జగన్ పర్యటనకు అధికారులు అనుమతి ఇవ్వలేదు. అయినా, జగన్ నిర్దేశిత సమయానికి మిర్చి యార్డుకు వచ్చారు. అయితే, పోలీసులు ఎటువంటి బందోబస్తూ ఏర్పాటు చేయలేదు. ఆయన కాన్వాయ్‌లోని వ్యక్తిగత భద్రతా సిబ్బందితోనే జగన్ యార్డులోకి వచ్చారు. రైతులు, యువకులు, వివిధ ప్రాంతాల ప్రజలు యార్డుకు భారీగా రావడంతో యార్డు కిక్కిరిసిపోయింది. దీంతో, ఆయన రైతులతో మాట్లాడేందుకు యార్డులోకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బంది పడ్డారు.

ఎవరికీ మినహాయింపుల్లేవ్!

(మొదటి పేజీ తరువాయి)

టారిఫ్‌ల గురించి విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ, "ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా భారత్‌లో అధిక సుంకాలు వున్నాయి. భారత్‌కు విక్రయించడం చాలా కష్టం, అనేక వాణిజ్య అవరోధాలు వుంటాయి, పెద్ద మొత్తాల్లో పన్నులు వుంటాయి." అని అన్నారు.

"అందుకే ఇప్పుడు మేం పరస్పర పన్నుల విధింపు చర్యలు అమలు చేస్తున్నాం. ఎవరైనా ఒకవేళ తగ్గించారనుకోండి, మేం కూడా అలానే తగ్గిస్తాం. భారత్ ఏ తరహాలో పన్నులు విధిస్తుందో, మేం కూడా అదే రీతిలో పన్నులు వేస్తాం. ఇదే చాలా సరైన మార్గమని భావిస్తున్నా" అని ట్రంప్ చెప్పారు. అంతర్జాతీయ రోదసీ స్టేషన్‌లో గత కొద్ది నెలలుగా చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లను 'రాజకీయ కారణాల'తోనే బైడెన్ ప్రభుత్వం అక్కడ వుంచేసిందని మస్క్ వ్యాఖ్యానించారు. త్వరలోనే తమ స్పేస్ ఎక్స్ సంస్థ వారిని తీసుకువస్తోందని చెప్పారు.

Piramal Capital & Housing Finance

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్
రిజిస్టర్డు ఆఫీసు చిరునామా : యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి జర్నింగ్, పిరమల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కామని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400 070.
సిఐఎన్: L65910MH1984PLC032639, వెబ్‌సైట్: www.piramalfinance.com
బ్రాంచి చిరునామా : ధీరజ్ బాగ్, బ్లడింగ్ "ఎ" గ్రౌండ్ & 1వ అంతస్తు, యాక్సిస్ బ్యాంక్ ప్రక్కన, మొనాలిస బ్లడింగ్ ఎదురుగా, ఆర్రా రోడ్, హలనివాస్ సర్కిల్, థాణె (వెస్ట్) - 400 602.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద, క్రింది సంతకందారు పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిసిహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ రుణగ్రహీతలను (సదరు రుణగ్రహీతలు) సదరు డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మరియు ఇందు దిగువ కూడా ఇవ్వబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు. సదరు రుణగ్రహీతలచే నిర్వహించబడిన ఏవేని ఇతర పత్రాలు/వ్రాతలతో చదువబడే రుణ ఒప్పందం క్రింద చెల్లించబడు మరియు దిగువ తేదీ నుండి చెల్లించు / రియలైజేషన్ తేదీ వరకు సదరు డిమాండ్ నో టీసులో వివరించినట్లు తదుపరి వడ్డీతోపాటు ఇందు దిగువ సూచించిన మొత్తాలను, ఈ ప్రకటన ప్రమరించబడిన 60 రోజుల్లోగ పిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించవలసిందిగా మరోసారి సదరు రుణగ్రహీతలను ఇందుమూలంగా ప్రకటన ఇవ్వబడుచున్నది. రుణంను తిరిగి చెల్లించుటకుగాను హామీగా, సదరు రుణగ్రహీతలుచేత వరుసగా పిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు దిగువ ఆస్తులు తాకట్టుపెట్టబడినవని గమనించగలరు.

రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఏ తేదితో మొత్తాలు	సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ
(ఎల్‌సి నం.02400004885 ఆఫ్ విజయవాడ బ్రాంచి) వామ దండుప్రోలు (రుణగ్రహీత), విజయ భారతి దండుప్రోలు (సహ-రుణగ్రహీత-1)	24.01.2025 / రూ. 14,50,421/- (రూ. పద్నాలుగు లక్షల యాభైవేల నాలుగు వందల ఇరువై ఒకటి మాత్రమే) ఎన్‌పిఏ (08.01.2025)	ఫ్లాట్ నం. ఎస్ఎఫ్-2, రెండవ అంతస్తు, వెంకట రెసిడెన్సీ, డోర్ నం.24-4 దర్గర, విజయవాడ రూరల్, ఆర్.ఎస్ నం.123/2, యెనమలకూదురు, కృష్ణ (పాత),ఆం.ప్ర.-520007.
(ఎల్‌సి నం.హెచ్ఎల్ఎస్ఏ0007బి6ఏ9 ఆఫ్ విజయవాడ బ్రాంచి) సొంటి నాగరాజు (రుణగ్రహీత), పోసిన డ్రూస్సీ లక్ష్మి (సహ-రుణగ్రహీత-1) పోసిన ప్రసన్న ఆంజనేయులు (సహ-రుణగ్రహీత-2) మెసర్స్ ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ (సహ-రుణగ్రహీత-3)	24.01.2025 / రూ. 1,22,87,881/- (రూ. ఒక కోటి ఇరువై రెండు లక్షల ఎనభై ఏడు వేల ఎనిమిది వందల ఎనభై ఒకటి మాత్రమే) ఎన్‌పిఏ (03.01.2025)	డోర్ నం.39-8-46, ఎన్‌టిఎస్ నం.456, మున్సిపల్ వార్డు నం.17, రెవెన్యూ వార్డు నం.10, బ్లాక్ నం.19, రామినేని లేడీస్ హాస్టల్, కొత్త మాధవరావు వీధి, లబ్బిపేట్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, కృష్ణా, ఆం.ప్ర-520010.
(ఎల్‌సి నం.హెచ్ఎల్ఎస్ఎ0007ఎఫ్1డి9 ఆఫ్ విజయవాడ బ్రాంచి) సొంటి నాగరాజు (రుణగ్రహీత), పోసిన డ్రూస్సీ లక్ష్మి (సహ-రుణగ్రహీత-1) పోసిన ప్రసన్న ఆంజనేయులు (సహ-రుణగ్రహీత-2) మెసర్స్ ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ (సహ-రుణగ్రహీత-3)	24.01.2025 / రూ. 39,44,574/- (రూ. ముప్పై తొమ్మిది లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల డెబ్బై నాలుగు మాత్రమే) ఎన్‌పిఏ (03.01.2025)	ఆర్ఎస్ నం.197/3, డోర్ నం.2-411/2, ఎస్ఎఫ్-2, రెండవ అంతస్తు, సాయినివాస్, ఓల్డ్ ఏజ్ హోమ్, కానూరు ఏరియా, వైఎస్ఆర్ తడిగడప మున్సిపాలిటీ, విజయవాడ, కృష్ణా, ఆం.ప్ర-520007.
(ఎల్‌సి నం. హెచ్ఎల్ఎస్ఎ000014బి0 ఆఫ్ గుంటూరు బ్రాంచి) పెద్ది నరసింహారావు (రుణగ్రహీత) పెద్ది భారతి (సహ-రుణగ్రహీత-1) పెద్ది సత్యనారాయణ (సహ-రుణగ్రహీత-2)	24.01.2025 / రూ. 18,37,951/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల యాభై ఒకటి మాత్రమే) ఎన్‌పిఏ (03.09.2024)	ఫ్లాట్ నం.503, నాల్గవ అంతస్తు, ఏఆర్ ప్లాజా, సర్వే నం.159/2, 8వ లైన్, ముత్యాల నగర్, బండ్లమూడి గార్డెన్స్ దగ్గర, గుంటూరు-522007, ఆం.ప్ర.
(ఎల్‌సి నం.బివిఎస్ఎ0001ఇ51ఎఫ్ ఆఫ్ గుంటూరు బ్రాంచి) దర్శి జానకీ రామచంద్ర ప్రసాద్ (రుణగ్రహీత) దర్శి ఈశ్వర్ వేంకటేశ్వర్లు (కుమారుడు & శ్రీ దర్శి జానకీ రామచంద్ర ప్రసాద్ యొక్క చట్టబద్ధ వారసులు) (సహ-రుణగ్రహీత-1) దర్శి సాయిరామ పూర్ణిమ (కూతురు & కీ॥శె॥ రుణగ్రహీత శ్రీ దాసరి జానకీ రామచంద్ర ప్రసాద్ యొక్క చట్టబద్ధ వారసులు) (సహ-రుణగ్రహీత-2) దర్శి నాగలక్ష్మి (సహ-రుణగ్రహీత, (భార్య & శ్రీ దర్శి జానకీ రామచంద్ర ప్రసాద్ యొక్క చట్టబద్ధ వారసులు) (సహ-రుణగ్రహీత-3) దర్శి పద్మావతి (సహ-రుణగ్రహీత-4) సి. జానకీ (సహ-రుణగ్రహీత-5) దర్శి లలితమ్మ (సహ-రుణగ్రహీత-6) మెసర్స్ పద్మసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ (సహ-రుణగ్రహీత-7)	24.01.2025 / రూ. 55,56,452.42పై.లు (రూపాయలు యాభై ఐదు లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల యాభై రెండు మరియు నలభై రెండు పైసలు మాత్రమే) ఎన్‌పిఏ (03.09.2024)	పల్నాడు జిల్లా, నరసారావుపేట సబ్-రిజిస్ట్రీ, నరసారావుపేట మున్సిపల్ ఏరియా పరిధిలో నరసరావుపేట సిటీ, ప్రకాశ్ నగర్, మున్సిపల్ పాత వార్డు నం.8లో లొకాలిటీ, కొత్త వార్డు నం.10, టి.ఎస్.నం.1796/1-బి వద్దగల 351-75 చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి దాబా గ్రౌండ్ ఫ్లోర్ ఇంటి ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: (డోర్ నం.12-5-25), అసెస్మెంట్ నం.1024008875), తూర్పు : నడింపల్లి వెంకట అప్పారావు, వారానాసి నరసింహా రావు-101 అ.ల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్- 31.6 అ.లు, పడమర: పినపాటి వెంకట నరసింహా శాస్త్రి ఆస్తి-100 అ.లు, ఉత్తరం: పాపరాజు వేంకటేశ్వర రావు ఆస్తి-31.6 అ.లు, ఈ సరిహద్దుల్లో 351-75 చ.గ.లు లేదా 294.09 చ.మీ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి దాబా గ్రౌండ్ ఫ్లోర్ 800 చ.అ.లు మరియు అన్ని ఇతర అప్పుటెనన్సెస్ మొ॥నవి.

ఒకవేళ సదరు రుణగ్రహీతలు పై చెప్పినట్లుగా పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ కు చెల్లింపులుచేయుటలో విఫలం చెందినట్లైతే, పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ అనునది, సదరు రుణగ్రహీతల పూర్తి బాధ్యతపై, చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్ పై చర్యలను తీసుకొంటుంది. పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతిలేకుండా, పై చెప్పిన ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధాలలో బదిలీచేయుట నుండి చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేదింపబడినారు. ఇందు దిగువ సదరు చట్టం లేదా రూల్స్ యొక్క నియమాలపై ఏవేని వివేదాలు లేదా అతిక్రమణలు కలిగిన ఎవరైనా వ్యక్తి, చట్టం క్రింద ఇవ్వబడినట్లుగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు.

సం/- (అధీకృత అధికారి)
తేది : 20.02.2025
ప్రదేశం : విజయవాడ, ఆం.ప్ర
పిరమల్ క్యాపిటల్& హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

క్రీడలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పోస్టులను, 2007 నుంచి పనిచేస్తున్న సెకండ్ ఎఎన్ఎంలతో భర్తీ చేయాలని కోరుతూ ఆయనకు అర్జీలు అందాయి. లడ్డూ కౌంటర్‌లో రీజాయినింగ్‌కు అనుమతించాలని ఎ.నాగసాయి కార్తీక్, తన కుమారునికి టిటిడిలో కాంట్రాక్టు ఉద్యోగం కల్పించాలని ఐరాల మండలం చెంగనపల్లికి చెందిన పి.మునీశ్వరశెట్టి కోరారు.

కామన్ పిజి సెట్ రద్దు చేయాలి : విద్యార్థి సంఘాల వినతి

ఎన్నికల హామీల్లో భాగంగా కామన్ పిజి సెట్‌ను రద్దు చేయాలని కోరుతూ మంత్రి నారా లోకేష్‌కు విద్యార్థి సంఘాలు వినతిపత్రం అందించాయి. ఎన్నికల హామీని నిలబెట్టుకోకపోవడం విద్యార్థులను మోసం చేయడమేనని పేర్కొన్నారు. ఉమ్మడి పిజి అడ్మిషన్లు రద్దు చేసి, ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ ప్రవేశాలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో టెక్నాలజీ ఆధారిత ఆధ్యాత్మిక సేవలు అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్‌లో నారా లోకేష్

వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘా వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో ఆలయాల పాలనా వ్యవస్థను ఆధునీకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి నారా లోకేష్ అన్నారు. తిరుపతి ఆషా కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్ (ఐటిసిఎక్స్ 2025) ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక పర్యాటకంలో అగ్రగామిగా రాష్ట్రం నిలుస్తోందన్నారు. హారీ పోర్టర్ కథల కంటే మన పురాణాల్లోని కథలు ఇంకా బాగుంటాయని పేర్కొన్నారు.

kotak

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
Corporate Identity No. L65110MH1985PLC038137
రిజిస్టర్డు ఆఫీస్ : 27 జెకెసి సి27, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఇ), ముంబయి-400051.
బ్రాంచ్ ఆఫీస్ : 29-4-19, కోదండరామి రెడ్డి వీధి, రెహమాన్ పార్క్,వాటర్ ట్యాంక్ ఎదురుగా, గవర్నర్‌పేట్, విజయవాడ-520002

అనుబంధం-4-ఏ (రూల్8(6)కు నిబంధనను లిఫర్ చేయండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 6(2)& 8(6) నియమంతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం మరియు అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేక